## బండరాళ్లతో కొట్టి వ్యక్తి దారుణ హత్య

**మెదక్ అర్బన్, సెప్టెంబర్5 ప్రభాతవార్త:** మెదక్ పట్టణం ఎల్లమ్మగుడి వెనకాల ఒక వ్యక్తిని బండరాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేసిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. మెదక్ పట్టణం పిట్లంబేస్‌కు చెందిన బ్రహ్మాచారి (37) పట్టణంలోని ఎల్లమ్మ గుడి వెనకాల హత్యకు గురై పడి ఉన్నాడు. స్థానికులు మెదక్ పోలీసులకు సమాచారం అందించడంతో పట్టణ సీఐ మధు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బండరాళ్లతో తలపై కొట్టి హత్య చేసినట్లు గుర్తించి వెంటనే డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌ను రప్పించారు. డాగ్ స్క్వాడ్ ఘటన స్థలం నుంచి ప్రధాన రహదారి వద్దకు వెళ్లి ఆగింది. మృతుడి జేబులో ఉన్న బైక్ ఆర్‌సీ ఆధారంగా మృతుడు పిట్లంబేస్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఘటన స్థలంలో సగం తాగిన మద్యం సీసా, మిక్చర్‌తో పాటు మూడు గ్లాస్‌లు ఉన్నాయి. దీనిని బట్ట బ్రహ్మాచారితో పాటు మరో ఇద్దరు ఉండి ఉంటారని భావిస్తున్నారు. హత్య జరిగిన తరువాత నిందితులు బైక్‌పై రోడెక్కి వెళ్లినట్లు డాగ్ స్క్వాడ్ ద్వారా తెలుస్తుంది. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రముఖ కంపెనీ అయిన ఎల్అండ్‌టీ వారి సహకారంతో సిద్దిపేటలో నిరుద్యోగ యువకుల కోసం శిక్షణ కేంద్రం ఏరా ్పటు చేస్తున్నట్లు మంత్రి హరీష్‌రావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలోని డబుల్ బెడ్ రూం కెసిఆర్ నగర్‌లో ఎల్అండ్‌టీ సహకారంతో నిరుద్యోగ యువకుల కోసం వృత్తి నైపుణ్యం పై శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు.వారి సహకారంతో సిద్దిపేట నియోజకవర్గ యువకులకు వృత్తి నైపుణ్యతపై శిక్షణ ఇచ్చి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారందరికీ ఆ కంపెనీ ఉపాధి అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. అలాగే శిక్షణ పొందిన సర్టిఫికెట్‌తో దేశ విదేశాల్లో ఉద్యోగ ఉపాధి పొందేందుకు అర్హులన్నారు. 5వ తరగతి అ పై చదువుకున్న వారు 18 నుంచి 35 యేండ్ల వయస్సు కలిగిన వారు ఇందుకు అర్హులన్నారు. ఐటీఐ చదువుకున్న వారికి మంచి అవకాశాలు కల్పించనున్నారని తెలిపారు. కార్పెంటర్, సెంట్రింగ్, మెస్త్రీ, ఎలక్ట్రిషన్, ప్లంబర్, సానిటరీ లాంటి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అసక్తి గల అభ్యర్థులు ఈనెల 5 నుంచి 15 వరకు సిద్దిపేట మంత్రి క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, పాల్గొన్న అధికారులు

## రీజినల్ రింగ్ రోడ్డు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : ఆర్డీఓ

**నర్సాపూర్,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త :** నర్సాపూర్ రెవెన్యు డివిజన్ పరిధిలో నుండి రీజినల్ రింగ్ రోడ్డు వెళ్తున్నందున ఇందుకోసం భూసేకరణ సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలని ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం నాడు నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయంలో డివిజన్ పరిదిలోని తహాశీల్దార్‌లకు, సర్వేయర్లకు, డిప్యూటీ తహశీల్దార్లకు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ వెంకట ఉపెందర్‌రెడ్డి మాట్లాడుతూ రిజీనల్ రింగ్ రోడ్డు కోసం భూసర్వే చేస్తున్న సమయంలో రైతుల భూమి ఎంత వరకు పోతుందో రైతులకు వివరించాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ భూ సర్వే చేసేందుకు తొమ్మిది మంది సర్వేయర్లతో ఐదు బృందాలుగా ఏర్పడి ఈ సర్వేను చేయడం జరుగుతుందని ఆర్డీఓ వెంకటఉపెందర్‌రెడ్డి తెలిపారు.

## తాటి చెట్లను తొలగించిన వ్యక్తిపై పిడి యాక్టు నమోదు చేయాలి



ఆందోళన నిర్వహిస్తున్న కల్లుగీత కార్మికులు

**హుస్నాబాద్‌రూరల్,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి శివారులో చౌటపల్లి క్రాసింగ్ వద్ద కల్లుగీత కార్మికులు సోమవారం రోజున ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గాప్రసాద్ అనే సాఫ్టువేర్ ఉద్యోగి తన భూమిలో ఉన్న దాదాపు 100 తాటి చెట్లను తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రాత్రికి రాత్రే నరికి వేశారని చెట్లను తొలగించడంతో తమ జీవనోపాధిని కోల్పోయామని బోరున విలపించారు.భూమి యజమాని దౌర్జన్యకర చర్యతో తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.చెట్లను నరికి తమ కుటుంబాలను రోడ్డు పాలు చేసిన సాఫ్టువేర్ ఉద్యోగిపై చర్యలు తీసుకోవడంతో పాటు ఇందుకు సహకరించిన ఎక్సైజ్ సూపరిండెంట్‌ను సస్పెండ్ చేయడంతో పాటు ఉపాధి కోల్పోయిన తమకు నష్టపరహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఘటనా స్థలాన్ని చేరుకున్న ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్ నరికిన తాటిచెట్లను పరిశీలించి విచారణ చేపడతామన్నారు.

ఈ విషయం తెలుసుకున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ కల్లుగీత కార్మికులు చేస్తున్న దీక్ష శిభిరాన్ని సందదర్శించారు.ఈ సందర్భంగా వారి సమస్యను అడిగి తెలుసుకుని సమస్యను లిఖిత పూర్వకంగా రాసి ఇస్తే దానికి అనుగుణంగా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అంజిబాబు



మెదక్ అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, డీఈఓ రమేష్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకుంటున్న అంజిబాబు

**రేగోడ్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని రేగోడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్న సిహెచ్ అంజిబాబు కు జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ సోమవారం నాడు మెదక్ జిల్లాలో ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్, డీఈఓలతో కలిసి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం మెదక్ జిల్లాలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో మెదక్ జిల్లాలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, డీఈఓ రమేష్ చేతుల మీదుగా ప్రశాంసపత్రాన్ని అందుకోవడం జరిగింది. రేగోడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అంజిబాబు పాఠశాల అభివృద్ధి కొరకు ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలు వేశారు. పాఠశాలను దిన దిన అభివృద్ధి చేస్తూ మండల, జిల్లాస్థాయిలో ఒక మంచి కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేశారు. ఇటు పాఠశాలలో విద్యాబోధన కాకుండా సహ పాఠ్యకార్యక్రమాలైనా ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పిల్లలను తీర్చిదిద్దారు. కేవలం వందలోపు ఉన్న పిల్లలకు కావాల్సినటువంటి మౌలిక వసతులను సమకూర్చారు. ఈ మధ్యనే విజయభాస్కర్ దాత నుండి అన్ని క్లాసులకు సరిపోయి డెక్స్‌లను ఇప్పించడం కూడా జరిగిందన్నారు. పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయించడం, మంచినీటి వసతిని కల్పించడం, ఒక్కటేమిటి అన్ని కార్యక్రమాలలో తనవంతు కృషి చేస్తూ పాఠశాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్తూన్న సందర్భంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తింపు రావడం చాలసంతోషమని అన్నారు. ఈ సందర్భంగా ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అంజిబాబు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం చాలా గర్వకారణం అని తనపని తాను నిజాయితీగా చేసుకుంటూ పోతే అవార్డులు వాటంతట అవే వస్తాయని అన్నారు. ఈ అవార్డు వెనుకల ఎంతో శ్రమ ఉందని, ఈ అవార్డు రావడంతో నాపై మరింత బాధ్యతలు పెరిగాయని అన్నారు. ఈ అవార్డు రావడానికి కారణమైన నాకు చదువు చెప్పిన గురువులకు, నా మిత్రులకు, తల్లిదండ్రులకు, నా సహోపాధ్యాయుల కు, విద్యార్థులు, తల్లిదండ్రులకు, విద్యార్థులు నా శ్రేయోభిలాషులందరికి నా యొక్క కృతజ్ఞతలు తెలియజేశారు.

# గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రిన్సిపాల్ సస్పెండ్.. సిబ్బందిపై మండిపాటు**

**పనితీరు మార్చుకోవాలని హెచ్చరిక**

**పుల్కల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** గురుకుల పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం, విద్యార్థులు దాహం తీర్చుకునేందుకు తాగునీరు సరిగ్గా లేకపోవడంతో ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్ పాఠశాల ప్రిన్సి పాల్‌ను సస్పెండ్ చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఉపాధ్యాయ దినోత్సవం నాడే ప్రిన్సి పాల్ సస్పెండ్‌కు గురికావడం, సిబ్బంది కలెక్టర్ ఆగ్రహానికి గురికావడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని సింగూరు గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ శరత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు తాగేందుకు తాగునీటిని సక్రమంగా ఉంచకపోవడంతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం, పిచ్చిమొక్కలు దర్శనమివ్వడంతో కలెక్టర్ ఆగ్రహానికి లోనయ్యారు. ప్రిన్సిపాల్ పి రత్నఅయ్యాను అక్కడికి అక్కడే సెస్పెండ్ ఉత్తర్వులు అందిస్తూ సిబ్బందిపై అక్షింతలు చల్లారు. సిహెచ్ రామకృష్ణకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. సిబ్బంది తమ పనితీరును మార్చుకోవాలని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. రికార్డులను పరిశీలించిన కలెక్టర్ స్టోర్ రూంలోని సామాగ్రి, రికార్డుల్లోని సమాగ్రికి పొంతన లేకుండా పోయింది. స్వచ్ఛ గురుకుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి గురుకుల పాఠశాలలో మొక్కలు నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ప్రతి నిత్యం శానిటైజర్ చేయడం లాంటి కార్యక్రమలు రోజు ఒకటి చేపట్టాలన్నారు. పాఠశాలలో ఇక నుంచి కొనసాగు పనులను నిత్యం పరిశీలించాలని ఎంపిడిఓ మధులతను ఆదేశించారు. పాఠశాలలో తహసీల్దార్ పరమేశ్వర్ నీటి నిల్వ కోసం ట్యాంక్‌ను ఏర్పాటు చేయించారు. కలెక్టర్ వెంట గ్రామ సర్పంచ్ రాజాగౌడ్ ఉన్నారు.



పాఠశాల ఆవరణలో మురుగనీటిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శరత్

# మెదక్ జిల్లాకు మరో మోసం

**అడవుల విస్తీర్ణం లేని జిల్లాలో జోనల్ సర్కిల్ కార్యాలయమా?**

**టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మ్యాడం బాలకృష్ణ**

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్5 ప్రభాతవార్త:** అటవీ అందాలకు జానపద సృంస్కృతికి నెలవుగా ఉన్న మెదక్‌లో కాకుండా అటవీ శాఖ జోనల్ కార్యాలయాన్ని సిద్ధిపేటలో ఏర్పాటు చేయడం దుర్మార్గమని టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మ్యాడం బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మెదక్లఓ విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా అటవీ శాఖ కార్యాలయం కూడా మెదక్‌లోనే ఉండేదని, అటవీ విస్తీర్ణం ఎక్కువ గల మెదక్ కేంద్రంగానే పరిపాలన సాగేదని, తాజా వ్యవహారాలు వాస్తవిక దృష్టితో కాకుండా దొరల పోకడలకు అనుగుణంగా తయారవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి హరీష్‌రావు రాజన్న జోన్‌లోని మిగితా జిల్లాల మధ్య చిచ్చు పెట్టేందుకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. సిద్ధిపేటను బాసర జోన్‌కు హబ్‌గా మార్చే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే జోనల్ అటవీ శాఖ కార్యాలయాన్ని సద్ధిపేటలో ఏర్పాటు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను విరమించుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో అన్ని వర్గాలతో కలిసి ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని స్పష్టం చేశారు. అటవీ విస్తీర్ణం దృష్ట్యా మెదక్, కామారెడ్డి జిల్లా సిద్ధిపేట కన్నా ఎంతో ముందంజలో ఉన్నప్పటికీ సిద్ధిపేటలో జోనల్ కార్యాలయం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. మంత్రి హరీష్‌రావు తాను ప్రాతినథ్యం వహిస్తున్న సిద్ధిపేటలో అటవీ శాఖ కార్యాలయాల ఏర్పాటుకు సిద్ధపడటం మంచిది కాదన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అసమర్ధ నిర్లక్ష్య వైఖరి కారణంగా మెదక్ ఇప్పటికీ వెనుకబడిపోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు టికెట్ రాదని భయం పట్టుకుందని, అందులో భాగంగా మెదక్ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై ఆమె మాట్లాడటం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే చేతగానితనం వల్లే మెదక్ పూర్తిగా మనుగడ కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు సూఫీ, ఎమ్మార్పీఎస్ యువసేన మెదక్ జిల్లా అధ్యక్షులు ఎ. బాల్‌రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులుషేక్ సల్మాన్, రితీష్, జైస్వాల్, సంజీవ్, బబ్లు, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గదులు లేక ఇబ్బందులు

**- గుడిలో విద్యాబోధన .. విద్యార్థు ఇక్కట్లు**

**- చందాలు వేసుకుని విద్యావలంటీర్ ఏర్పాటు**

**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం సదుపాయాలు కల్పిండంలో విఫలమైందని విద్యార్థుల తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. తరగతి గదులు, ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నానా పాట్లు పడుతున్నారు. చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి పంచాయతీ పరిధిలోని ఆగ్రహారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 53 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గతంలో ఈ పాఠశాలకు 2 భవనాలు ఉండగా అందులో ఒక భవనాన్ని అంగన్‌వాడి కేంద్రానికి కేటాయించారు. ఐదు తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడు పాఠాలను చెబుతున్నాడు. ప్రస్తుతం పాఠశాలలో ఒకే తరగతి గది అదే ఉపాధ్యాయుని గది. పాఠశాల ఆవరణను ఆనుకొని హనుమాన్ దేవాలయం ఉంది. ఆ దేవాలయంలోనే ఇప్పుడు తరగతులను నిర్వహిస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్న పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించకపోవడంపై తల్లితండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకే ఉపాధ్యాయుడితో ఆంగ్ల మాధ్యమంలో బోధించడం ఎలా సాధ్యం అవుతుందని వారు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులను, అలాగే అదనపు తరగతి గదులను ఏర్పాటు చేయాలని మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారి దృష్టికి తిసుకెళ్లినట్లు ప్రధానోపాధ్యాయుడు శివ కుమార్ తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయుడిని కేటాయించకపోవడంతో విద్యార్థుల తల్లితండ్రులు చందాలు వేసుకోని ఓ విద్యా వాలంటీర్‌ను ఏర్పాటు చేసుకోవడం విశేషం.



దేవాలయంలో తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

# ప్రజల సమస్యలు తీర్చడంలో ముందుండాలి

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్**



దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుండాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తులు అందజేశారు. కలెక్టర్ దరఖాస్తు దారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి ధరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా సేకరించిన దరఖాస్తులను ఎప్పటికీ అప్పుడు పరిశీలించి పరిష్కరించి నివేదికలను కలెక్టరేట్‌లో అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, సహా య శిక్షణ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్ఓ చెన్నయ్య, వివిధశాఖల అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌గా ఫైజాన్ అహ్మద్

జిల్లాకు అసిస్టెంట్ కలెక్టర్‌గా నియమించబడ్డ 20221 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి ఫైజాన్ అహ్మద్ సోమవారం కలెక్టర్‌ట్‌లో కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్‌ను కలిశారు. అనంతరం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.



కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసిన అసిస్టెంట్ కలెక్టర్

# మామను చంపిన అల్లుడికి పది సంవత్సరాల జైలుశిక్ష

**రూ.3వేల జరిమానా**

**గజ్వేల్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** మామను చంపిన కేసులో అల్లునికి పది సంవత్సరాల కఠిన కారాగార జైలుశిక్ష, రూ.3వేల జరిమానా విధించినట్లు గజ్వేల్ సిఐ వీరప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన పరికి నారాయణ తన రెండవ కూతురికి బెజుగామ గ్రామానికి చెందిన రెడ్డిపల్లి మల్లేశంతో వివాహం జరిపించి ఇల్లరికం తెచ్చుకున్నాడు. ఈ క్రమంలో గత సంవత్సరం ఆగస్టు 12వ తేదీన ఆస్తి విషయంలో గొడవ జరగడంతో మల్లేశం తన మామ నారాయణ తలపై సిలిండర్‌తో కొట్టాడు. దీంతో అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ సంఘటనపై మృతుని బావమరిచి పరికి కుమార్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ సీఐ ఆంజనేయులు కేసు పరిశోధన చేసి నేరస్తున్ని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగిందని తెలిపారు. అనంతరం పరిశోధన పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా అప్పటి నుండి ఇప్పటి వరకు కేసు విచారణ చేపట్టి సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులో కేసు విచారణకు రావడంతో సోమవారం ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి సిద్దిపేట టి.రఘురాం ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తునిపై నేరం రుజువైనందున 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3వేల జరిమానా విధించారు. నేరస్థునికి జైలుశిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకట్‌లింగం తన వాదనలు వినిపించారు. కోర్టు కానిస్టేబుల్ దేవేందర్, రాజు, కోర్టు లైజనింగ్ ఏఎస్ఐ స్వామిదాస్, హెడ్ కానిస్టేబుల్ రాజమల్లులు సహకరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట సిపి ఎన్.శ్వేత, కేసు ఇన్వెస్టిగేషన్ సీఐ ఆంజనేయులు, సిఐ వీరప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకట్‌లింగం, కోర్టు కానిస్టేబుల్ దేవేందర్, రాజు, కోర్టు లైజనింగ్ ఏఎస్ఐ స్వామిదాస్, హెడ్ కానిస్టేబుల్ రాజమల్లులను కుటుంబసభ్యులు అభినందించారు. అలాగే నేరస్థునికి జైలుశిక్ష విధించినందుకు నారాయణ కుటుంబసభ్యులు గజ్వేల్ సిఐ వీరప్రసాద్‌కు పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రాజెక్టులో నుంచి ఆకాశం వైపు నీరు ధారలా వెళుతున్న దృశ్యం

## సింగూరు ప్రాజెక్టులో టోర్నడోలేనా!

**భయాందోళనలో సింగూరు ప్రాంత ప్రజలు**

**పుల్కల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** సృష్టిలో అప్పుడప్పుడు చిత్రవిచిత్రాలు చోటు చేసుకుంటూ ఉంటాయి. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈ రోజుల్లో విచిత్ర దృశ్యాలను తమ సెల్ ఫోన్‌లలో బంధించి సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో అవి వైరల్‌గా మారడం సర్వసాధారణం అని చెప్పవచ్చు. సింగూరు ప్రాజెక్టు నుంచి నీరు సుడులు సడులుగా తిరుగుతూ ఆకాశం వైపు పోయిన సంఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం...సంగారెడ్డి జిల్లా ఉమ్మడి పుల్కల్ మండలంలోని సింగపూరు ప్రాజెక్టులో నుంచి నీరు సుడులుగా మారి (టోర్నడోలు) లా వెళ్లినట్లు పేర్కొంటున్నారు. అమెరికా లాంటి దేశాల్లో టోర్నడోలులు కనిపిస్తూ ఉంటాయంటారు. టోర్నడోలు ఏర్పడి తరుణంలో అనేకులు ఆ దృశ్యాలను తమ సెల్‌ఫోన్‌లలో బంధించి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. 3 నిమిషాల పాటు నీరు ఆకాశంపై వెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొంటున్నారు. ఈ దృశ్యాలను చూస్తున్న కొందరు ఇక సృష్టి అంతం అయిపోతదని భయాందోళన చెందుతూ వచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం సైతం ఆకాశంలో స్కైలాబ్ వస్తదని, స్కైలాబ్‌తో సృష్టి అంతం అవుతుందన్న ప్రచారాలు సైతం చేశారని, అలా ఏం జరగలేదని వృద్ధులు చెప్పుకోవడం కానవచ్చింది. శాస్త్రవేత్తలు ఈ సంఘటనపై పరి శోధనలు చేసి కారణాలు తెలపాలని ప్రజలు వినతి చేస్తున్నారు.

## రాష్ట్రానికి గుర్తింపు తెచ్చిన రొండ మల్లారెడ్డికి సన్మానం



మల్లారెడ్డిని సన్మానిస్తున్న ప్రముఖులు, గ్రామస్థులు

**శివ్వంపేట, సెప్టెంబర్5 ప్రభాతవార్త:** ఇటీవల తెలంగాణ రాష్ట్రానికి చెందిన పూదూరు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, సామాజిక కార్యకర్త రొండ మల్లారెడ్డిని తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ సెంటర్ వారు గుర్తిస్తూ డాక్టరేట్ అవార్డును అందించిన విషయం తెలిసిందే. ఇదివరకే రొండ మల్లారెడ్డిని తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, మేధావులు అభినందించారు. ఇదిలా ఉండగా తమిళనాడు రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్ అమూల్ గేట్రీ, డాక్టర్ నెల్లూరు ఆనందయ్య, స్వామి బస్వానంద చైతన్యల చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు అందుకున్న మల్లారెడ్డి సోమవారం స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా పూదూరు గ్రామంలో ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ అభినందనలు తెలిపారు. మల్లారెడ్డి స్వగృహానికి వందలాదిగా తరలి వచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నీరుడి రఘు, మాజీ సర్పంచి జ్యోతి చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు మల్లెల జ్యోతి కృష్ణ, హన్మంత్‌రెడ్డి, జనార్ధన్ యాదవ్, తులసి శ్రీను, తుపాకుల సుదర్శన్, అమరేందర్‌రెడ్డి, అశోక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేందర్, పరమేష్, మజ్జిగ శంకర్‌రెడ్డి, కమ్మరి శంకర్ చారి, నాగేశ్వరరావు, నర్సారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో మండల విద్యాధికారి దశరథ్

**సంగారెడ్డి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** మునిపల్లి మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు వచ్చినందుకు మునిపల్లి మండల విద్యాధికారి దశరథ్ వారికి అభినందనలు తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులకు మెరుగైన విధ్యతోపాటు ఆయా రంగాలలో విద్యార్థులను అభివృద్ధి చేస్తున్నందుకు వారికి జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు వచ్చాయని, జిల్లా కలెక్టర్ శరత్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నందుకు మండలంలోని అందరి ఉపాధ్యాయుల తరుపున అభినందనలు తెలుపుతున్నామని ఆయన అన్నారు. కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు అందుకున్న జయసుధ (పిజిహెచ్‌ఎం), చంద్రయ్య (ఎస్ఎ), గోపాల్ (ఎస్), ముజఫర్ (ఎస్ఎ), చంద్రమౌళి (ఎస్జీటీ), సంతోషమ్మ, (ఎస్జీటీ), ఝాన్సీ (పిజిటి) వారికి మండలంలోని ఎంఆర్‌సి తరుపున ఉపాధ్యాయులందరూ అభినందనలు తెలిపారు.

## స్వచ్ఛ గురుకుల్ పోస్టర్ ఆవిష్కరణ

**జిన్నారం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఈ నెల 6వ తారీఖు నుంచి 11వ తేదీ వరకు గురుకుల పాఠశాలల్లో స్వచ్ఛ గురుకుల కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిఎల్‌పిఓ సతీష్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్వచ్ఛ గురుకుల పోస్టర్‌ను ఆవిష్కరించి కార్యక్రమం వివరాలను వెల్లడించారు. ఎంపిడిఓ రాములు, ఎంపిటిసి సభ్యులు వెంకటేశం గౌడ్, సర్పంచ్ లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, గడ్డపోతారం సర్పంచ్ ప్రకాశం చారి, ఉప సర్పంచ్ సంజీవ, వార్డు సభ్యులు శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, ఏర్పుల లింగం, మండల అధ్యక్షులు రాజేశ్, నాయకులు బ్రహేందర్‌గౌడ్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, రామకృష్ణ, భీమ్‌రావు, గణేశ్, రమేశ్, మల్లేశ్, యాదయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలన వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని యూత్ కాంగ్రెస్ నాయకుడు ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రైతులకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. తెరాస పార్టీ కాంగ్రెస్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలను పునరుద్దరించి తానే చేసామన్నట్లు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. తెరాస ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే నిరుద్యోగ భృతిపై స్పష్టతనివ్వాలని అన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ కార్యక్రమాలుగా చేపట్టిన ఘనత టీఆర్ఎస్‌కే చెల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెంకట్‌గౌడ్, మోహన్ నాయక్, అజయ్, పద్మారావు, శ్రీనివాస్, మహిపాల్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల ముందస్తు ఆరెస్టు



చిన్నశంకరంపేటలో వీఆర్ఏలను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు సమ్మె చేస్తున్నప్పటికి ముఖ్యమంత్రీ కేసీఆర్‌కు ఎందుకు పట్టడం లేదని వీఆర్ఎల సంఘం మండల అధ్యక్షుడు గడ్డం మైపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నిజామాబాదులో సీఎం కేసీఆర్ సభను అడ్డుకుంటారని చిన్నశంకరంపేట పోలీసులు వీఆర్ఏలను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హామీలను నెరవేర్చె వరకు సమ్మెను కొనసాగిస్తామని వారు తెలిపారు.

## అభివృద్ధి చూడలేకే విమర్శలు



మాట్లాడుతున్న టీఆర్ఎస్ పార్టీ నాయకులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని టీఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్ తెలిపారు. సోమవారం చిన్న శంకరంపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతుబంధు,బీమా వంటి సంక్షేమ పథకాలను బిజెపి ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మండలానికే 7270 మందికి వివిధ రకాల పెన్షన్లను అందిస్తున్నారని, రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూడలేకనే భాజాపా నాయకులు టీఆర్ఎస్ పార్టీపై విమర్శలను చేస్తున్నారని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఇకనైనా భాజాపా పార్టీ నాయకులు అబద్దపు ప్రచారాలు మానుకోవాలని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఇమ్మడి నరేష్, మైనార్టీ సెల్ మండల కార్యదర్శి లతీఫ్, యువ నాయకులు ఇమ్రాన్, అఖిల్, అతిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



కట్ట మైసమ్మ, రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేసిన మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని రాయరావు చెరవుకట్టపైఉన్న కట్టమైసమ్మ,రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. నర్సాపూర్‌లో 60 లక్షలతో ముదిరాజ్ సంఘం కమ్యూనిటి భవనం నిర్మిస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్,మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, జిల్లా నాయకులు కౌన్సిలర్ అశోక్‌గౌడ్, రాంచందర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి,పిఎసిఎస్ డైరక్టర్ జ్ఞానేశ్వర్. పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి,మాజి ఎంపిపి లలితనర్సింగ్‌నాయక్ నాయకులు జగదీశ్వర్, సూరారం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిధులివ్వండి

### ఎఎంసి చైర్మన్ సరాఫ్ యాదగిరి

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** రామాయంపేట వ్యవసాయ మార్కెట్ పరిధిలోని యార్డుల అభివృద్ధికి నిధులు మంజూరి చేయాలని మార్కెటింగ్ శాఖ సంచాలకులు లక్ష్మీబాయిని సోమవారం నాడు కలిసి వినతిపత్రాన్ని సమర్పించినట్లు రామాయంపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సూచన మేరకు నిధుల మంజూరిపై నివేదక అందజేసామన్నారు. రామాయంపేట యార్డులో గల దుకాణ సముదాయం రోడ్డు వైపు మార్చుటకు, సబ్ యాడ్ నిజాంపేటలో పలు అభివృద్ధి పనులకు అలాగే చిన్న శంకరంపేటలో అభివృద్ధి పనులకు మొత్తం రూపాయలు 1.77 లక్షల బడ్జెట్ మంజూరు చేయాలని ఆమెకు విన్నవించినట్లు పేర్కొన్నారు. చైర్మెన్ సరాప్ యాదగిరి వెంట డైరెక్టర్లు ఎదుగని వెంకటేశం, రెడ్డిశెట్టి రవీందర్‌తో పాటు సూపర్‌వైజర్ హనుమండ్లు ఉన్నారు.

## రేపు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రాక

**కొల్చారం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** ఈ నెల 7వ తేదీన నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి కొల్చారం మండలంలో పర్యటించనున్నారు. పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని హనుమమ్మ గార్డెన్స్‌లో ఉదయం 11.00 గంటలకు మండలానికి నూతనంగా మంజూరైన 906 ఆసరా ఫింఛన్ల పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. అలాగే 24 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయనున్నారు. ఈ వివరాలను టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్‌గుప్త, తహశీల్దార్ చంద్రశేఖర్‌రావులు సోమవారం వేరు వేరు ప్రకటనల్లో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన లబ్ధిదారులు, ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరైన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌరీశంకర్‌గుప్త కోరారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**టేక్మాల్, సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** మండలంలో సోమవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లిరాధక్రిష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో పాఠశాల్లోని గురువులకు పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. జ్ఞానాన్ని నేర్పి సమాజానికి పరిచయం చేసిది గురువు అని అభివర్ణించారు. ఇందులో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేటమున్సిపాలిటీ, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం నాడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. వారిని శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. రెసిడెన్సియల్ స్కూలుకు నీటి సమస్య ఉన్నందున బోరు వేయించామని తెలిపారు. అందుకు మోటారు కూడా కావాలని ప్రిన్సిపాల్ అడగగా దానిని కూడా మూడు నాలుగు రోజుల్లో ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని చైర్మెన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ బాదె చంద్రం, మున్సిపల్ కమీషనర్ ఉమాదేవి, కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, గజవాడ నాగరాజు, దేమె యాదగిరి, స్కూల్ ప్రిన్సిపాల్ సరళాదేవి, నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, చింతల యాదగిరి, మల్యాల కిషన్, దేవుని రాజు, సరాఫ్ శ్యామ్, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

**నిజాంపేటలో...**

**నిజాంపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** చదువుతో పాటు సంస్కారాన్ని నేర్పుతూ రేపటి పౌరులుగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుతర బాధ్యతలను ఉపాధ్యాయులు నిర్వహిస్తారని ప్రధానోపాధ్యాయులు జ్ఞానమాల అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి గురుపూజోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేందర్, రవీందర్‌రెడ్డి, రమేష్, ఇంకేసాఫ్ అలీ, రవి, శ్రీనివాస్‌చారి, సుచరిత, మంజుల, రాధిక, రోజా తదితరులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** విద్య నేర్పిన గురువు దైవంతో సమానమని జంగరాయి సర్పంచ్ బందెల జ్యోతి ప్రభాకర్ అన్నారు. సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకోని గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను ఆమె ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి లక్ష్మీపతి, విద్యా కమిటి చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నర్సాపూర్‌లో గురుపూజోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులోని ఉన్నత పాఠశాలలో కౌన్సిలర్ లతరమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో 18 మంది ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రవీందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే హనుమాన్ ఆలయంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.



టేక్మాల్‌లో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పూజారి హరిప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో పలువురి ఉపాధ్యాయులకు శాలూవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుమ్మరి సంజీవ్, శేషగౌడ్, కుమ్మరి హన్మంతు, నవీన్‌గుప్త, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్యవైశ్య మహసభ ఆధ్వర్యంలో...**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా ఆర్యవైశ్య మహసభ అధ్వర్యంలో నర్సాపూర్‌లోని రైస్‌మిల్ అసోసియేషన్ భవనంలో ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గుప్త ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శాలూవాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గుప్త ఎంఇఒ బుచ్యానాయక్, రేఖ వెంకన్న పద్మ జ్ఞానేశ్వర్, డి.శ్రీనివాస్, జె. వెంకటేశం, బిక్షపతి, వీరేశ్,మిర్యాల చంద్రశేఖర్, రాము, శ్రీను, సంతోష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేటలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు



జంగరాయి పాఠశాల ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచి జ్యోతి



నర్సాపూర్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కౌన్సిలర్ లతరమేశ్‌యాదవ్

# ఏళ్లు గడుస్తున్నా రామాయంపేటలో అభివృద్ధి శూన్యం

### బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్

**రామాయంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** సంవత్సరాలు గడుస్తున్నా రామాయంపేట మున్సిపాలిటీలో అభివృద్ధిశూన్యమని బిజెపి పట్టణ అధ్యక్షుడు జంగంపల్లి శంకర్‌గౌడ్ విమర్శించారు. సోమవారం ఆయన పట్టణ అభివృద్ధి విషయంలో జరుగుతున్న ప్రభుత్వ పెద్దల అసమర్థత విషయమై ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపాలిటీలో ప్రధాన రహదారుల విస్తరణ, లైటింగ్ ఏర్పాటు చేస్తామని మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. 4 సంవత్సరాల కిందట రోడ్డు వెడల్పు చేస్తామని, అలా చేస్తే అభివృద్ధి అవుతుందని ఎస్‌సి కాలనీ నుండి సీతయ్య గుడి వరకు పేద, మధ్య తరగతి కుటుంబాల ఇండ్ల స్థలాలను, బాత్రూమ్ గోడలను స్థానిక ఎమ్మెల్యే పద్మ భర్త దేవేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు దగ్గరుండి కూలగొట్టించారని, అయినా ఇప్పటికి రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేయకుండా అసంపూర్ణంగా వదిలేసారని ఆరోపించారు.అసమర్థ ఎమ్మెల్యే పద్మ ఎప్పుడు సిఎం కేసీఆర్ భజనతప్ప ఎమ్మెల్యేగా రామాయంపేట అభివృద్ధికి ఏమీ చేయలేదన్నారు. ఇక టీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేముందు మాట్లాడే దమ్ము, ధైర్యం లేదని అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్‌లే అంటున్నారని ఆయన తెలిపారు. మీకు చేతనైతే ముందు ప్రధాన రహదారులు, లైటింగ్ పూర్తి చేయాలనికానీ అబద్దపు మాటలతో, అభివృద్ధి పేరుతో సామాన్య ప్రజలకు నష్టం కలిగించే మోసం చేసే పనులను ఇకనైనా టీఆర్ఎస్ నాయ కులు ఆపాలని శంకర్‌గౌడ్ సూచించారు. 6వ తేదీన ప్రజలతో ఏర్పాటు చేసే సమావేశం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కాకుండా మున్సిపాలిటీ కార్యాలయంలో గాని పట్టణ మధ్యలో గల గాంధీ విగ్రహం దగ్గర కాని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అండదండలతో అధికార దుర్వినియోగానికి పాల్పడి, బెదిరింపులు, ఆత్మహత్యలకు కారణమైన నాయకులను ప్రోత్సహిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని, ఇకనైనా టీఆర్ఎస్ నాయకులు స్వార్థ రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, పట్టణ అభివృద్ధికి సరిపడే నిధులు తీసుకురావాలన్నారు. నిధులు తేవటం చేతకాకపోతే పట్టణ తెరాస నాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రహదారి విస్తరణలో నష్టపోయిన, నష్టపోతున్న కుటుంబాలకు యుద్ధప్రాతిపదికన నష్టపరిహారం అందించాలని అన్నారు. సమస్యల పట్ల, అభివృద్ధి కోసం బిజెపి పోరాటం చేస్తుందన్నారు. వస్తవ ప్రణాళిక ఉంటే పట్టణ అభివృద్ధికి బిజెపి ప్రభుత్వానికి సహకరిస్తుదని ఆయన తెలియజేశారు.

## జడ్‌పిటిసిని పరామర్శించిన ఎమ్మెల్సీ

**నిజాంపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ తండ్రి పంజా బాలయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా, సోమవారం వారి స్వగృహంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో చల్మెడ సర్పంచి చప్పెట నరసింహారెడ్డి, నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి, చల్మెడ గ్రామ ఉప సర్పంచి తుమ్మల రమేష్, కల్వకుంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ తమ్మన్నగారి మధుసూదన రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పుట్టి అక్షయ్, ధర్మ నాగరాజు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద అన్నదానం

**రామాయంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలోని సగర యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు వగ్గు శ్రీకాంత్ సగర తెలిపారు. ఈ సందర్భంగా వినాయకుడికి పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కృష్ణ సగర, స్వామి సగర, చింటు సగర, వంశీ సగర, పవన్ కళ్యాణ్ సగర, శ్రీను సగర, అజయ్ సగరతో పాటు సగర కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచి

**కొల్చారం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో శిథిలావస్థకు చేరిన నిజాం కాలంలో నిర్మించిన కల్వర్టుకు మోక్షం లభించిందని సర్పంచి తిరుణగారి గోదావరి వెంకటరాములు అన్నారు. సోమవారం కల్వర్టు నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కృషితో కల్వర్టు నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరయ్యాయని, పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. 90 శాతం పనులు పూర్తయ్యాయని, కల్వర్టు నిర్మాణం పూర్తియితే అన్నదాతలకు, గ్రామస్థుల రాకపోకలకు ఇబ్బందులు తీరుతాయన్నారు. ఎప్పుడో నిజాం కాలంలో నిర్మించిన కల్వర్టు మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారి నుండి కిష్టాపూర్ గ్రామంలోకి వేళ్లే కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కృషితో నా హయాంలో పనులు జరగడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. కల్వర్టు నిర్మాణం పూర్తయితే రైతులకు, గ్రామంలోకి వెళ్లే ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయకుడికి వీడ్కోలు

**కొల్చారం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏడురోజులపాటు పూజలందుకున్న వినాయకుడిని సోమవారం ట్రాక్టర్‌పై పెట్టి బ్యాండు మేళాలు, ఆట పాటల మధ్య బాల బాలికలు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కోతుల చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలు వనమాల శ్రీచరణ్, వినూత్న, సురేష్‌గౌడ్, కృష్ణ సాయి, శ్రీదత్త, వెంకీ, యశ్వంత్, బాలలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**ఝరాసంగం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఝరాసంగం మండల పరిధిలోని ఈదులపల్లి పాఠశాల సముదాయంలోని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విఠల్ అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సన్మాన కార్యక్రమంలో ఈదులపల్లి పాఠశాల సముదాయంలో 14 పాఠశాలల ఉపాధ్యాయులకు గురుపూజోత్సవం సందర్భంగా 31మంది ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ విఠల్ అధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు రాజు, ప్రధానోపాధ్యాయులు అడివప్ప, శ్రీధర్‌నాథ్, వసంత్, బాలిశెట్టి, వనజా,స్మిత, కోకిల స్వర్ణలతచ మెరినా, రవీంద్ర భారతి మాధాల విలత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆకుల రజిత

## పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### -హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** పరిసరాల శుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ గురుకుల కార్యక్రమం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆకుల రజితవెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు తమ తరగతి గధులతో పాటు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పరిసరాలను శుభ్రంగా ఉంచుకోకుంటే జరిగే అనర్థాలను గురించి వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛ గురుకులాల కార్యక్రమం వారం రోజుల పాటు సాగుతుందని,ఈ కార్యక్రమంలో భాగంగా తమ పాఠశాలలను శుభ్రపరచేందుకు మున్సిపల్ సిబ్బంది సైతం పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు కొంకటి నళినిదేవి,హెచ్ఎం ఫాతిమాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు అంటువ్యాధులు రాకుండా వ్యాక్సినేషన్

**గజ్వేల్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** గొర్రెలు, మేకలు అంటువ్యాధుల బారిన పడకుండా వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు సంగుపల్లిలో వెటర్నిటీ వైద్యుల ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వెటర్నిటీ వైద్యులు మాట్లాడుతూ గొర్రెలు, మేకలు అంటువ్యాధుల భారిన పడకుండా రైతులు చూసుకోవాలన్నారు. మూగ జీవాలకు వైరస్ లక్షణాలు ముందుగా తెలుసుకొని వెటర్నిటీ ఆసుపత్రికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ బబ్బూరి రజితగౌడ్, వెటర్నిటీ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. ఒకరి మృతి

### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**టేక్మాల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన టేక్మాల్ మండలం కాద్లూర్ గ్రామ శివారులో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళ్లితే ఈవిధంగా ఉన్నాయి. పాపన్నపేట మండలం నార్సింగి గ్రామానికి చెందిన 11 మంది మహిళలు వ్యవసాయ కూలీలు ఆదే గ్రామానికి చెందిన ఎరుకల దుర్గయ్య ఆటోలో బొడ్మట్‌పల్లి గ్రామానికి వస్తుండగా అదుపు తప్పి బోల్తాపడింది. దీంతో ఆటోలో నుంచి కూలీలు చెల్లచెదురుగా పడిపోయారు. అందులో ఉన్న ఉప్పరి కరుణమ్మ(55) అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. గాయాల పాలైన వారిని అంబులెన్స్‌లో జోగిపేట ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**నిజాంపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** ప్రేమవిఫలమై పురుగుల మందు తాగి ఆసుపత్రి పాలైన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన నిజాంపేట మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే నిజాంపేటకు చెందిన బక్కోళ్ల మహేష్(21) కొన్ని రోజుల క్రితం ఫేస్‌బుక్‌లో ఓ అమ్మాయితో పరిచడం ఏర్పడి ప్రేమగా మారింది. అయితే వారి ప్రేమ విఫలం కావడంతో మనస్తాపం చెంది శుక్రవారం పొలం వద్ద పురుగుల మందు తాగడం జరిగింది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేటు హాస్పిటల్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## యువకుడిపై కేసు నమోదు

**నిజాంపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** బాలికపై అత్యాచారం చేసి గర్భవతిని చేసిన సంఘటన నిజాంపేట మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే నిజాంపేటకు చెందిన పంజ రాజు అదే గ్రామానికి చెందిన ఓ బాలికపై అత్యాచారం చేసి గర్భవతిని చేశాడు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ ఆశ్రయించగా సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## భార్య కాపురానికి రానన్నందుకు భర్త ఆత్మహత్య

**నర్సాపూర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** భార్య కాపురానికి రానని చెప్పినందుకు మనస్థాపం చెందిన భర్త ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన మండల పరిదిలోని చిప్పల్‌తుర్తి గ్రామంలో సోమవారం జరిగింది. ఎస్ఐ గంగరాజు కథనం ప్రకారం..... చిప్పల్‌తుర్తి గ్రామానికి చెందిన అలివాద ప్రభాకర్(27)కు పాపన్నపేట మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన నర్సమ్మ, అలియాస్ లావణ్యను ఇచ్చి వివాహం జరిపించారు. కాగా కొన్ని రోజులు భార్య భర్తలు మంచిగానే సంసారం చేసుకున్నారు. ఇటీవల గొడవలు జరుగగా లావణ్య తల్లిగారింటికి వెళ్లిపోయింది. గ్రామ పెద్దలు లావణ్య తల్లిగారి ఇంటికి వెళ్లి పంచాయితీ పెట్టి ఆమెను సముదాయించి కాపురానికి తీసుకు వచ్చారని తెలిపారు. కాగా కొన్ని రోజులు తర్వాత మళ్లీ గొడవలు అయ్యాయని చెప్పారు. దీంతో లావణ్య భర్తకు చెప్పకుండా మళ్లీ తల్లిగారింటికి వెళ్లిపోయిందన్నారు. ఈ నెల 4న గ్రామ పెద్దలు మళ్లి లావణ్యను బుజ్జగించే ప్రయత్నం చేసినా ఆమె రానని చెప్పింది. దీంతో భర్త ప్రభాకర్ మనస్థాపం చెంది సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి మాణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

## కాలువలో పడి వ్యక్తి మృతి

**హుస్నాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** కాలువలో ఉన్న బుదుగులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుస్నాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన సిరిగిరి చంద్రమోహన్ 37 ఉదయం నుండే తప్ప తాగి మద్యం మత్తులో ఉన్నాడని,ఈ సమయంలోనే ద్విచక్ర వాహనంపై వెల్తూ కింద పడిస్వల్ప గాయాలు కాగా అతని కుటుంబీకులు చికిత్స కూడా అందిచారని,అనంతరం మధ్యాహ్నాం బహిర్భూమికి వెళ్లి బుదుగులో పడి మృతి చేసినట్లు తెలిసింది.ఈ విషయంపై స్థానిక ఎస్ఐ సజ్జనపు శ్రీధర్‌ను సంప్రదించగా తాను బందోబస్తులో ఇతర ప్రాంతంలో ఉన్నానని మృతి చెందిన విషయం ప్రాథమికంగా తెలిసింది కానీ ఇతర వివరాలు తెలియలేదని స్పష్టం చేశారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

**మెదక్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి,రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం శివ్వంపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దుకాణాల సముదాయాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలను వంద శాతంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వై.రమణాగౌడ్, తహశీల్దార్ శ్రీనివాసచారి, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ రవికాంత్‌రావు, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనసూయ అశోక్‌గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుదు లావణ్య మాధవరెడ్డి, నాయకులు రాజశేఖం గౌడ్, కల్లూరి వెంకటేష్, హరిశంకర్‌గౌడ్, ఎన్. రామ్మోహన్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, షేక్ అలీ, రాజ్యం భిక్షపతియాదవ్, సర్పంచులు స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్, బాబు రావు, ఎంపీటీసీ సభ్యులు మర్రి సత్తిరెడ్డి, రశరథ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**ప్రసాద్‌గౌడ్‌కు ఘన నివాళి**

**మెదక్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** శివ్వంపేట మాజీ సర్పంచ్ జిన్నారం పెద్దగౌని ప్రసాద్‌గౌడ్ 53వ జయంతిని ఆయన స్వగ్రామం గూడూరులో సోమవారం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితారెడ్డి తదితరులు గూడూరు గ్రామానికి వెళ్లి ప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు పలువురు లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను అందజేశారు.



నరేందర్‌కు అవార్డుఅందజేస్తున్న రోజాశర్మ, రఘోత్తంరెడ్డి

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న వి.నరేందర్ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడంతో సోమవారం గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని టిటిసి భవన్‌లో అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, జెడ్‌పి చైర్మన్ రోజారాధాకృష్ణశర్మ, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులలు ఉపాధ్యాయుడు నరేందర్‌ను సన్మానించి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ప్రభుత్వం అవార్డు అందజేసినందుకు ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సెక్టోరియల్ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు...**



మర్కుక్‌లో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

**మర్కుక్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఎంఈఓ ఉదయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, మెమొంటో, అవార్డులతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంఈఓ ఉదయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, బాధ్యతాయుతంగా పనిచేయాలని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు, పిఆర్‌టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు మరువలేనివి

### మార్కెట్ కమిటీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్‌గుప్తా



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**రాయపోల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలు మరువలేమని మార్కెట్ కమిటీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్ గుప్తా అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలు ఎప్పటికి మరువలేమని గుర్తు చేశారు. ఆనంతరం పాఠశాల ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్, ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, నాయకులు రాగి చంద్రం, స్వామి, రాగి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు

## శ్రీవిద్యాధరి క్షేత్రంలో మూల నక్షత్ర విశేష పూజలు



ఆలయంలో లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న మహిళలు

**వర్గల్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** శ్రీవిద్యాధరి క్షేత్రంలో మూల నక్షత్ర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ అమ్మవారికి పంచామృత అభిషేకం, లక్ష పుష్పార్చన, చండీ హోమం, ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. మూల మహోత్సవానికి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి అంకురార్పణ చేశారు. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతోపాటు మహా ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఆలయ అభివృద్ధి పనులపై ఎగ్జిక్యూటీవ్ సమావేశం జరుపగా ఆలయ అభివృద్ధి పనులు సర్వజ్ఞ పీఠం నిర్మాణం, స్వామివారి ఆగమనం, బ్రహ్మోత్సవాలు, విజయదశమి ఉత్సవం తదితర అంశాలపై ఆలయ కమిటీ చర్చించింది. ఆయా కమిటీలకు వచ్చిన భక్తులను ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యువకులు క్రీడలపై ఆసక్తి చూపాలనే ఉద్దేశంతో మల్లారెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ బొప్పిడి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వర్గల్, సెంటూర్ జట్లకు నగదు బహుమతులతో పాటు షీల్డ్‌లు అందజేశారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అసోసియేషన్ సెక్రటరీ శేకుమార్, ఎంపిపి లతరమేష్‌గౌడ్, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, గ్రామస్తులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లు రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలి

### నాచారం ఆలయ మాజీ చైర్మన్ యాదగిరి



మాందాపూర్ నూతన కమిటీతో కొట్టాల యాదగిరి తదితరులు

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** ముదిరాజ్‌లు రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలని నాచారం ఆలయ మాజీ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు కొట్టాల యాదగిరి అన్నారు. జగదేవ్‌పూర్ మండలపరిధిలోని మాందాపూర్, పలుగుగడ్డ గ్రామాల్లో సోమవారం ముదిరాజ్ మండల అధ్యక్షుడు రాగుల రాజు, యూత్ అధ్యక్షుడు హేమసురేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీలకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొట్టాల యాదగిరి మాట్లాడుతూ ముదిరాజ్‌లను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా చైతన్యం చేయడమే లక్ష్యమన్నారు. అనంతరం మాందాపూర్‌లో గ్రామ ముదిరాజ సంఘం నూతన కమిటీని ఎన్నుకోగా గ్రామ అధ్యక్షుడిగా లింగాల పరమేశ్వర్‌ముదిరాజ్, యువజన అధ్యక్షుడిగా నర్ర అనిల్, పలుగుగడ్డ గ్రామ అధ్యక్షుడిగా పిట్టల ఎల్లేష్, ఉపాధ్యక్షునిగా నర్ర నారాయణ, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, యూత్ అధ్యక్షునిగా ఆర్ముల నాగరాజు, ఉపాధ్యక్షులుగా నర్ర కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకోగా వారికి నియామకపత్రాలను మండల అధ్యక్షుడు రాజు, యూత్ అధ్యక్షుడు హేమ సురేష్, ముఖ్య సలహాదారు రాగుల బాలరాజులు అందజేశారు. అలాగే మండల మహిళా ముదిరాజ్ సంఘం అధ్యక్షురాలిగా కొన్నె జయమ్మను నియమిస్తూ ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు కొట్టాల యాదగిరి నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు లింగాల బిక్షపతి, శ్రీపతిరాజేశ్వరిరవి, నీల మంజుల రమేష్, మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి నర్ర సుదర్శన్, ఉపాధ్యక్షులు పిట్టల నర్సింలు, బాలకిషన్, కడుర్ల ఆంజనేయులు, కనకయ్య, కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, యూత్ ప్రధాన కార్యదర్శులు చెక్కల పరమేశ్వర్, కార్యదర్శి సుదర్శన్, యూత్ ఉపాధ్యక్షుడు నర్ర బాలయ్య, మునిగడప గ్రామ అధ్యక్షుడు నర్ర స్వామి, ఉపాధ్యక్షుడు కిషన్, చాట్లపల్లి గ్రామ సంఘం అధ్యక్షుడు బరిగె నర్సింలు, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, ముదిరాజ్ నాయకులు అన్నెపు దాసు, గణేష్, కుమార్, బాలు, నర్సింలు, రామచంద్రం, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## రాజ్మా గింజలతో రాధాకృష్ణన్ చిత్రాన్ని చిత్రించిన రామరాజు



రాజ్మా గింజలతో చిత్రించిన రాధాకృష్ణన్ చిత్రంతో రామరాజు

**గజ్వేల్, సెప్టెంబర్5 (ప్రభాతవార్త):** ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతరత్న, తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రాన్ని రాజ్మా గింజలను ఉపయోగించి నాలుగు అడుగుల పొడవుతో అత్యంత అద్భుతంగా చిత్రించి నివాళులర్పించినట్లు గజ్వేల్‌కు చెందిన శ్రీ రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు అంటే చీకటిని పారద్రోలేవారని, గురువు లేకుంటే విద్య లేదని అన్నారు. నేడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నాకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఈ చిత్రం అంకితమిస్తున్నట్లు తెలిపారు.

## బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ మెంబర్‌గా సంపత్

**హుస్నాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** ఎస్సి,ఎస్టి,బిసి,మైనారిటీ సాహిత్యాన్ని,కళలను ప్రోత్సహించి ముందుకు తీసుకు పోవడం కోసం కృషి చేస్తున్న బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర కమిటి మెంబర్‌గా హుస్నాబాద్‌కు చెందిన ప్రముఖ కవి,కళాకారుడు ముక్కెర సంపత్‌కుమార్‌ను నియమించినట్లు జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ముక్కెర సంపత్ గత మూడు సంవత్సరాలుగా బిఎస్‌ఎ సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా ఎంతో కృషి చేశారని,కావున ఆయనను రాష్ట్ర కమిటీ మెంబర్‌గా అవకాశం కల్పించడం జరిగిందని సూచించారు.

## ప్రతీ విద్యార్థి ఇంగ్లీష్ నేర్చుకోవాలి

**హుస్నాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** ప్రతీ విద్యార్థి ఇంగ్లీష్ భాష నేర్చుకోవాలని ఆంగ్ల భాష టీచర్స్ సమన్వయకర్త పంజా రాజమల్లు అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోన శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇంగ్లీష్‌క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిత్యజీవితంలో మాతృ భాషను ఉపయోగించుకుంటున్నాము కానీ సాంకేతిక అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రతీ ఒక్క విద్యార్థితో పాటు అందరూ కూడా ఇంగ్లీష్ భాషను నేర్చుకోవాలని సూచించారు.అందుకోసమే నాడు పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ కృష్ణవేణి మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికతో రూపొందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ మల్లపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,డిజిఎం లక్ష్మణ్‌రావు,ఆర్‌ఐ రాజు,కోఆర్డినేటర్ నాయుడు,డిఎన్ సతీష్,ఏవో తిరుపతి,ఇంగ్లీష్‌క్లబ్ ఇంచార్జీ గాదర్ల కిరణ్‌కుమార్,నిరోషా,పిఈటి రాజుతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** విద్యాదానమే మహాదానం అని తలచిన జంగపల్లి గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ అర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. హెల్పింగ్ హాండ్స్ అర్గనైజేషన్ సంస్థ సభ్యులు సుమారు రూ.50 వేల విలువ చేసే బోధనా సామగ్రి, నోటుబుక్‌లు, స్టడీ మెటీరియల్, ప్యాడ్స్, జామెట్రీ బాక్సులు, పెన్నులు తదితర వస్తువులను అందజేశారు. అర్గనైజేషన్ రూపకర్త, స్థాపకుడు హరిప్రసాద్ మాట్లాడుతూ మున్ముందు పాఠశాల అభివృద్ధి కోసం, విద్యా ప్రగతి కోసం నిరంతరం ఈ సంస్థ ముందుంటుందన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. హెల్పింగ్ హాండ్స్ అర్గనైజేషన్ చేస్తున్న కృషిని సర్పంచ్ కంచం యాదగిరి కొనియాడారు. తన వంతు సహాయంగా గ్యాస్ సిలిండర్, స్టవ్ కొనుగోలు కోసం రూ.10 వేలు విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోసానిపల్లి మేఘమాల, ఎంపిటిసి బాల మల్లేశం, వీరారెడ్డిపల్లి సర్పంచ్ పన్యాల వెంకటరెడ్డి, సంస్థ సభ్యులు గోరిమిండ్ల మల్లేశం, గడ్డం పర్శరాములు, మహేందర్‌రెడ్డి, నాగులు, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, వెంకటేశం, రవి, సౌజన్య, శ్రీకాంత్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన శ్రీరామ్ చక్రవర్తి

**కోహెడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొట్లమిట్ట గ్రామంలో రచారి మధు కుటుంబాన్ని బిజెపి నాయకులు, మాజీ రాష్ట్ర హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి సోమవారం పరామర్శించారు. కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పిల్లల భవిష్యత్ కోసం తప్పకుండ తన వంతు సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. అలాగే చింతలపల్లి రాజిరెడ్డి చనిపోగా బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం నారాయణపూర్‌లో ప్రమీల చనిపోవడంతో బాధిత కుటుంబీకులను పరామర్శించారు. కార్యక్రమంలో గాజుల వెంకటేశ్వర్లు, గాజుల రవీందర్, మంద పవన్, గొట్లమిట్ట బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు పొన్నాల సాగర్, బిజెవైఎం నాయకులు సంపత్, చింతపల్లి బాల్‌రెడ్డి, చింతలపల్లి సుధాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, కందుకూరి రాములు, నిరటి అనిల్, ఎండి. అంకుష్,బోలుమల శ్రీను, బుచ్చయ్య, కొమురయ్య, కిరణ్, శ్రీను, సురేందర్, రవి, రాములు, రాజు పాల్గొన్నారు.

## పేదలకు భరోసా సిఎం సహాయ నిధి : ఎమ్మెల్యే

**కోహెడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** పేదలకు అండగా సిఎం కెసిఆర్ నిలుస్తున్నారని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్ అన్నారు. కోహెడ మండలానికి చెందిన 28 మందికి రూ. 9 లక్షల 60 వేల 500 విలువ చేసే సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అయన సోమవారం లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సిఎం సహాయనిధి చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. సిఎం సహాయ నిధి అందించడంలో తెలంగాణ రాష్ట్ర ముందుందన్నారు. సిఎం కెసిఆర్ పార్టీలకు అతీతంగా పేదలకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందిస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న టిఆర్‌ఎస్ సర్కారుకు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో టిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



సర్వేపల్లి రాధక్రిష్ణ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

## సర్వేపల్లి రాధాకృష్ణన్‌క ఘన నివాళి

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవరణలో గల సర్వేపల్లి రాధకృష్ణ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే వారికి భవితనిచ్చేది గురువు ఒక్కరేనన్నారు. జ్ఞానాన్ని పంచి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట పట్టణంలో మున్సిపల్ అధ్వర్యంలో డివైడర్లను అందంగా తీర్చిదిద్దడంతోపాటు ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేసినప్పటికీ వారి జయంతి, వర్ధంతి రోజున మాత్రం విగ్రహాలను పట్టించుకోవడం లేదన్నారు. ఎంత అర్భాటంతో ఏర్పాటుచేశారో అంతే అర్భాటంతో విగ్రహాలను పట్టించుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మజార్ మాలిక్, గ్యాదరి మధు, ఫయాజ్, రాషాద్, బైరి సాయి పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలి

### సీఐటియూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి



ఎంపిడిఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** అర్హులైన బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని సీఐటియూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదన్నారు. మండల కేంద్రంలోని మిరుదొడ్డి ఎంపిడిఓ కార్యాలయం వద్ద వివిధ గ్రామాలకు చెందిన బీడీ కార్మికులతో కలిసి సీఐటియూ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అందరికీ జీవనభృతి ఇస్తున్నామని చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం అర్హులైన బీడీ కార్మికులకు పెన్షన్ అందడం లేదన్నారు. పిఎఫ్ కలిగిన అర్హులైన బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ ఇవ్వకపోవడం సరికాదన్నారు. అర్హులకు పెన్షన్ ఇవ్వకపోతే ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియూ నాయకులు అంజయ్య, వెంకట్ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందాలని పీస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కె.నిమ్మయ్య అన్నారు. సోమవారం పీస్ సంస్థ కార్యాలయంలో మైత్రి, మంజీర, వసుంధర మహిళా మ్యాక్స్‌ల 22వ మహాసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్‌పిటిసి వంటేరు సుధాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుతూ కొత్త కొత్త నైపుణ్యాలతో ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు.అదేవిధంగా పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ పీస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల నుంచి మహిళలను చైతన్యపరిచి మహిళా పొదుపు సంఘాలు పెట్టి ఆర్థికంగా బలోపేతం చేస్తూ చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. అదేవిధంగా గ్రామాల్లోని రెండు లేదా మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకు రూ.10 లక్షల వరకు జగదేవ్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సంఘం ద్వారా రుణం పొందవచ్చని, పాడి పరిశ్రమకు, గొర్రెల పెంపకం, ఇంటి నిర్మాణానికి కూడా అప్పులను డిసిసిబి బ్యాంకు ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ మేనేజర్ నాగభూషణం, పీస్ సంస్థ సిబ్బంది వినయ్‌కుమార్, కొంపల్లి మహేష్, రాజు, ముత్యం, మ్యాక్స్ సంఘాల సిబ్బంది పద్మ, భాగ్యలక్ష్మి, మ్యాక్స్ చైర్మన్ అరుణ, అబేదాబేగం, శారద, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** బీహెచ్ఈఎల్ డిపో ఆర్టీసీ ఉద్యోగుల శిక్షణ కార్యక్రమాన్ని డిపోమేనేజర్ సుధాకర్‌రావుతో కలిసి డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు శిక్షణలో భాగంగా సోమవారం నుండి ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభించడం జరిగిందన్నారు. వ్యక్తిత్వ వికాసం, ఒత్తిడిని జయించడం, సంస్థ ఉన్నతికి అనుసరించాల్సిన విధానల గురించి శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. కార్య క్రమంలో బీహెచ్ఈఎల్ డిపో మేనేజర్ సుధకార్ రావు, బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు సరళ సిస్టర్, నిర్మల సిస్థర్, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ అశ్వినిరెడ్డి, పర్సనల్ అసిస్టెంట్ మేనేర్ మోహనరావు, కార్మికులు పాల్గొన్నారు.

# తాటి చెట్లను నరికినవారిపై చర్యలు తీసుకోవాలి : మల్లేష్

**హుస్నాబాద్, సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** మండలంలోని గాంధీనగర్,తోటపల్లి గ్రామాలలో 100 తాటి చెట్లను నరికిన దుండగులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యుడు గడిపె మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మికులకు ఉపాధి అందిస్తున్న చెట్లను నోటీసులు ఇవ్వకుండా ఎలా ధ్వంసం చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్,ఎక్సైజ్ అధికారులు స్పందించాలని లేని పక్షంలో కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి యెడల వనేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు సంజీవరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

### కల్లు గీత కార్మికులను రోడ్డున పడేసిన దుండగులను శిక్షించాలి...

హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి శివారులో ఉన్న తాటి చెట్లను తొలగించి వారిని రోడ్డు పాలు చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జీ దేగల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చెట్లను తొలగించిన వారిని కఠినంగా శిక్షించడంతో పాటు వారికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

### కల్లు గీత కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి

హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి శివారులో గల తాటి చెట్లను రాత్రికి రా త్రే తొలగించిన తొలగించిన దుండగులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన నష్టపోయిన కల్లుగీత కార్మికులకు నష్టపరిహారం అందించాలని కల్లుగీత కార్మిక సంఘం హుస్నాబాద్ మండల అధ్యక్షుడు పూదరి వరప్రసాద్‌గౌడ్ డిమాండ్ చేశారు.సోమవరం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయంపై జిల్లా కలెక్టర్,హుస్నాబాద్ ఆర్డీవో స్పందించి నష్టపోయిన కార్మికులకు న్యాయం జరిగే విదంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.



లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే

## దేశానికే ఆద్మర్శం ఆసరా పెన్షన్లు : ఎమ్మెల్యే

**అక్కన్నపేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** దేశానికే ఆదర్శం ఆసరా పెన్షన్లు అని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం అక్కన్నపేటలో ఆసరా పెన్షన్ లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్కన్నపేట మండలంలో గతంలో 5529 మంది లబ్ధిదారులు ఉండగా, నూతనంగా మరో 1453 పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్,జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్,కేశవాపూర్ సర్పంచ్ బొమ్మగాని రాజేశం,చౌటపల్లి సర్పంచ్ గద్దల రమేష్‌తో పాటు నేషనల్ కోఆరేటీవ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి,టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు తహశీల్ధార్ సంజీవ్‌కుమార్,ఎంపిడివో సత్యపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ**

హుస్నాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొంత మంది గతంలో అనారోగ్యానికి గురై ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది అయిన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను సోమవారం రోజున ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్,టిఆర్‌ఎస్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వంగ వెంకటరామిరెడ్డితో పాటు నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఏల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే

**చేర్యాల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** వీఆర్‌ఏల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని నాలుగు మండలాల వీఆర్‌ఏలు అన్నారు. సోమవారం నాటికి 43వ నిరాహార దీక్షలో భాగంగా వారు మాట్లాడుతూ కమారెడ్డి జిల్లాలో ఓ వీఆర్ఏ ఉరివేసుకుని, మరో వీఆర్ఏ ప్రమోషన్ రాలేదని గుండె ఆగి మరణించాడని ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని వారన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో అర్హత కలిగిన వీఆర్ఏలకు పే-స్కేలు, 55 సంవత్సరాలు నిండిన ఉద్యోగివారసులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని మూడు సంవత్సరాలుగా ఇవ్వకుండా 43 రోజులుగా వీఆర్‌ఏలు చేస్తున్న దీక్షను పట్టించుకోకుండా మొండి వైఖరిగా ప్రవర్తించడం సరైంది కాదని, ఇలానే కొనసాగితే తెలంగాణలో ప్రభుత్వంపై మరో ఉద్యమం తప్పదని వారన్నారు. ఇప్పటి వరకు సుమారు 20 మంది వీఆర్‌ఏలు చనిపోయిన ప్రభుత్వం పట్టించుకోలేదని, చనిపోయిన కుటుంబానికి 50లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసి ప్రధాన కార్యిదర్శి కరుణాకర్, రాజలింగం, సుజాత, సురేష్, కరుణాకర్, భూపాల్, రామచంద్రం, నర్సింహులు, సాయిబాబా, అనిత, రేణుక, ఇంద్రాణి, మాధవి, రాజమల్లు, బాలలింగం, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గణేష్‌పల్లి గ్రామానికి చెందిన పుట్ట మల్లేశం, చీకోటి రామయ్యలు ఇటీవల పలు కారణాలతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డిలు సోమవారం మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు నాచారం ఆలయ చైర్మన్ హరిపంతులు, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్ మంజులశ్రీరాములు, ఎంపిటిసి గోలి నరేందర్, ఉపసర్పంచ్ మహేష్, మర్కుక్ సోషల్ మీడియా అధ్యక్షుడు రామరాజు, తెరాస గ్రామ అధ్యక్షుడు నర్సింలు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పుట్ట నర్సింలు, వార్డుసభ్యులు నర్సింలు, హరికృష్ణ, నాగరాజు ఉన్నారు.

## పాములపర్తిలో గణనాథునికి జెడ్‌పిటిసి ప్రత్యేక పూజలు

**మర్కుక్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి ముదిరాజ్ కమ్యూనిటీహాల్ వద్ద ఏర్పాటుచేసిన గణనాథున్ని మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్ ఆధ్వర్యంలో జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, ములుగు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రవిముదిరాజ్, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేకల కనకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాములపర్తి టిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్‌ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు నిమ్మకాయల గణేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది




అధ్యాపకులను సన్మానిస్తున్న విద్యార్థులు

**హుస్నాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ వృత్తి గౌరవనీయమైనదని బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ రాంచంద్రారెడ్డి అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి కరుణాకర్,కళాశాల అధ్యాపక బృదం వరోదిని, రవిందర్, సదానందం, కవిత, స్వరూప, జి.కవత, స ంపత్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**అపోలో ఒకేషనల్ కళాశాలలో...**

హుస్నాబాద్‌లోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ వేముల గణేష్ కేక్‌కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృధం అల్లి మమత, కనబోయిన అనిత,వడిచెర్ల రాజేంద్రప్రసాద్,లింగాల ప్రవీణ్‌తో పాటు అధ్యాపకేతర బృధం గుగులోతు శేఖర్,పెట్టుడగి అరుణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

**కోహెడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోహెడ మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కొక్కుల కీర్తి సురేష్ మండలంలోని ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులకు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల కృషి పాత ఎంతో ఉన్నతమైనదని తెలిపారు. అన్ని జన్మల్లో కన్నా మానవజన్మ ఉత్తమమైందని అలాగే అన్ని వృత్తుల్లో కన్నా ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని తెలిపారు. పిల్లలకు క్రమశిక్షణ, దేశభక్తి, సహకారం తదితర విలువలను పెంపొందించి అణిముత్యాలను తయారు చేసే బాధ్యత గురువులదేనని తెలిపారు. కార్యక్రమంలో ఎ ంఈవో పావని, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

